# గోదారి ఏడ్చింది

## పి. చంద్రశేఖర్ ఆజాద్

గోదారి నిండుగా వుంది. దాని మీద రైలు బండి వెళ్తుంటే చూట్టం నాకిష్టం. నేను రాజమండ్రి వచ్చి అప్పుడే నెలరోజులయిపోయింది. చేపల వ్యాపారం చేద్దామని నన్ను పిలుచుకొచ్చినాయన తెనాలి దగ్గర అసలు విషయం చెప్పాడు. నిన్ను మద్రాసు పంపిద్దామనుకొన్నాను గాని ఇప్పుడు రొయ్యల సీజను. అదయ్యాక నిన్ను మద్రాసు పంపిస్తాను. నేను మాట్లాడలేదు. మాట్లాడే సమయం కాదు. అంతకుముందే చేస్తున్న ఉద్యోగం మానుకుని వచ్చాను.

మద్రాసు నగరంలో నేను డిటెక్టివ్ నవలలు రాసుకుని బతుకుదామనుకున్నాను. పగలంతా ఉద్యోగంచేసుకున్నా రాత్రిపూట రాసుకోవచ్చుననేది నా ఆలోచన. మద్రాసు నగరంలో డిటెక్టివ్ పుస్తకాలు ప్రచురించే సంస్థలు చాలా వున్నాయి. అందులో ఏదో ఒకటి నా పుస్తకాలు ప్రచురించకపోదనుకున్నాను. అక్కడ్నుంచి డిటెక్టివ్ పుస్తకాలే కాదు యువతరం నుండి వృద్ధుల దాకా ఉర్రూతలూగించే పుస్తకాలు వస్తాయని కూడా నాకు తెలుసు.

అయితే అలాంటి కథలు రాయటానికి తగ్గ అనుభవం నాకు లేదు. కథలు రాయటానికి అనుభవం కావాలంటే డిటెక్టివ్ కథలు రాయటానికి కూడా అనుభవం కావాలి. దొంగతనం చేయటమో, హత్యలు చేయటమోలాంటివి. నాకు అలాంటి అనుభవాలు లేవు. నాకు పెళ్ళయి రెండు సంవత్సరాలు. అందులో మొదటి సంవత్సరం మాకు నిట్టూర్పుల్తోనే గడిచిపోయింది.

నాకు ఉద్యోగం రాకుండా పిల్లల్ని కనకూడదనుకున్నాం. సంవత్సరం తర్వాత ఉద్యోగం వచ్చింది. అప్పుడే శోభనం జరిగింది. ఆరోజును తలుచుకుంటే ఇప్పటికీ సిగ్గు ముంచుకొస్తుంది. నేను ఉద్యోగం కోసం భాగ్యనగరం వెళ్ళే ముందు వసుధతో చెప్పటానికి వారింటికి వెళ్లాను. అప్పుడు ఆ గదిలో మేమిద్దరమే వున్నాం.

'బహుశా ఇంకో ఆరు నెలల దాకా మనం ఒకరినొకరు చూసుకోం. కేవలం ఉత్తరాలు మాత్రమే రాసుకుంటాం అన్నాను. నాకొచ్చిన ఉద్యోగం పర్మినెంట్ కావటానికి ఆరు నెలలు పడుతుంది. అప్పుడు వసుధ తలకిందకు దించుకుని బొటనవేలితో నేలమీద రాస్తోంది. నాకు తనను సిన్మాలో హీరోలా గాఢంగా కౌగలించుకోవాలనిపించింది. కాళ్ళూ, చేతులూ వణుకుతున్నాయి. తనూ అలాంటి స్థితిలో వుందేమో తెలియదు. భయం భయంగానే భుజాల మీద చేతులు వేశాను. ఆ తర్వాతేం జరిగిందో తెలియదు.

ఆడవాసన. స్పర్శ – మెత్తదనంతో పాటు పాము బుసలాంటి ఉచ్ఛ్వాస, నిశ్వాసలు. ఒక్క రెండు నిమిషాలు నాకీ లోకం గురించి తెలియదు. తొలి కౌగిలి అది. తొలి ముద్దది. సంవత్సరాల తరబడి కాల్చేస్తుందని తెలియదు. బయట నుండి ఎవరో పిలిచారు. ఎప్పుడు విడిపోయిందో తెలియదు. పరిగెత్తుకు వెళ్ళిపోయింది.

ఆరునెలలపాటు నన్ను ప్రతిక్షణమూ ఆ దృశ్యం వెంటాడేది. అప్పుడు పక్కన ఎవరన్నా వుంటే నా మనసులో ముద్రించుకున్న ఆ దృశ్యాన్ని చూస్తున్నారేమోననే సిగ్గు కలిగేది. అందుకే నేను అలాంటి కథలు రాయలేనని నాకు అనిపించింది. కథ రాయడానికి కావలసింది అనుభవం కాదు. సంకోచాలు లేకపోవడం.

గోదావరి వొడ్డుమీద మా మకాం. అక్కడో పెద్ద చెట్టు వుంది. దానికింద రాత్రిపూట మేం పడుకునేవాళ్ళం. ఆ ప్రాంతం చదునుగా వుండేది కాదు. 'చాప' పరుచుకొని ఓ దుప్పటి మడిచి తలగడగా పెట్టుకునే వాళ్ళం. గోదాట్లో చందమామ కనిపించేది. గోదారి మీదుగా గాలి వస్తుంటే ఎప్పటికో నిద్రలోకి జారుకునేవాడ్ని. ముఖ్యంగా మల్లెపూల వాసన వచ్చిన రోజున మాత్రం ఎంతకూ నిద్ర పట్టేది కాదు.

నా జీవితంలో ఏదీ ముందు అనుకొని జరగలేదు. ఉద్యోగం లేకుండా పెళ్ళి చేసుకున్నాను. పెళ్ళయ్యాక కనీసం రెండు సంవత్సరాలైనా పిల్లలు పుట్టకుండా సరదాగా గడపాలని తెలియదు. నా శోభనం అయిపోయాక మళ్ళీ హైదరాబాద్ వచ్చాను. వసుధని కాపురానికి తీసుకొచ్చి – ఆ మహదానందంలో కరిగిపోతుండగా తెలిసింది తాను గర్భవతని. అప్పుడు సంతోషమూ, భయమూ రెండూ కలిగాయి. తండ్రినవుతున్నందుకు సంతోషం. వచ్చే జీతంతో ఎలా బతకాలా అనే భయం.

ఎప్పుడు అయిదు నెలలు గడచిపోయాయో తెలియదు. వసుధను పుట్టింటికి తీసుకువెళ్ళారు. అప్పుడూ అంతే. గాఢమైన కౌగిలింత కోసం ఆరాటం – కానీ కడుపులోని బిడ్డకు వత్తిడి తగులుతుందని భయం. పెదవులకు ఆ ఇబ్బంది లేదుగాని – వసుధను ముద్దు పెట్టుకున్నప్పుడు మాత్రం



ఉప్పగా కన్నీటి బొట్టు తగిలింది. తాను వెళ్ళిపోయింది.

ఈలోగా మా ఫ్యాక్టరీ వాళ్ళు ఆర్డర్స్ లేకపోవ డంతో లాకౌట్ ప్రకటించారు. నేను అర్ధ జీతంతో బతకలేనని మా ఊరు వచ్చాను. అప్పుడే వసుధకు నొప్పులు - మాకు వారసుడి జననం. ఇంకో మూడు నెలలదాకా తాను కాపురానికి రాదు. పెళ్ళయిన రెండు సంవత్సరాల్లో గట్టిగా అనుభ వించింది నాలుగయిదు నెలల కాలం.

నిజానికి కథలు రాయవలసి వస్తే ఇలాంటివి రాయాలి. నాలా మీరు మీ జీవితాల్లో ఆనందాల్ని దూరం చేసుకోకండని. గోదారి మీద వెన్నెల పరుచుకున్నప్పుడు. గోదారి మీద పడవలు కనిపి స్తున్నప్పుడు - రొయ్యల వేటకు వెళ్ళిన భార్యా భర్తల్ని చూసినప్పుడు మాత్రం నాకు బాధ కలిగేది. బతకటం కోసం కథలు రాయాలనుకున్నాను. బతు క్కి అవసరమయిన విషయంలో చాలా నిర్లక్ష్యం చేశాను. పిల్లలు కావాలనుకున్నప్పుడు పుడతారు. యవ్వనం కావాలనుకున్నప్పుడు రాదు.

అతని పేరు నాయుడు. ఎప్పుడూ నవ్వుతుండే వాడు. నులకమంచం మీద పడుకునే వాడు. మం చం కింద మందు బాటిలుండేది. దాంతోపాటు ఓ గ్లాసుండేది. దిండు దగ్గర మాత్రం మల్లెపూల దండ వుండేది. నాయుడు గారికి నేనంటే ప్రేమ. ఎందు కంటే అక్కడున్న వారిలో చదువుకున్నాడిని నేనొ క్కడ్నే. నేను కథలు రాయాలనుకుంటున్నానని ఆయనకు చెప్పలేదు. నన్ను దగ్గర కూర్చోబెట్టుకొని తన గురించి చెప్పుకునే వాడు. అప్పుడు కూడా నాకు సిగ్గనిపించేది.

నువ్వు భలే సిగ్గుపడుతున్నావయ్యా అనేవాడు. అతను చెబుతుంటే నాకు 'మేజువాణి' అంటే తెలి సింది. 'భోగం మేళాలు' ఒక్కసారయినా చూసి తీరాలనిపించేది. పెద్దాపురంలో నిలువెత్తు అద్దాల్తో కూడిన పందిరిమంచాల దగ్గర్నుంచి అక్కడి వేశ్యల చమత్కారాల గురించి చెప్పేవాడు.

''దాందుంపతెగ గొప్ప సుఖమిచ్చేదయ్యా - బోడి డబ్బులు పోతేపోనీయ్'' అనేవాడు. ఆ చుట్టు పక్కల ఆడవాళ్ళుండే వారు గోదారి మీద నుండి చల్లగా వీచే గాలి ఆ మాటల్ని మోసుకుపోయి వారికి వినిపించేది. వాళ్ళు ముసిముసి నవ్వులు నవ్వేవారు.

''అప్పుడే పిల్లలేంటిరా. నీ వయసెంతని - నీ వయసులో నేను వొక్క రేత్రిని కూడా వృథా చేయ లేదు'' అనేవాడు.

ఆయనదగ్గర బోల్డంత డబ్బు - పొలమూ గట్రా ఆ విలాసాలకే ఖర్చయిపోయాయంట. '' ఇదేంట్రా అబ్బాయ్. అచ్చమైన సీమ సరుకు తాగేవాడ్ని. అయన్నీ పోయినా మనకి బాధలేదు. నవాబు గారు అనుభవించారు. మనమూ అనుభవించాం. మన బతుక్కిది చాలదా'' అని గర్వపడే వాడు.

అదేంటో పల్లెకార్లంతా నాయుడుగారంటే పడి చచ్చేవాళ్లు. ఆయన వెంటనే డబ్బులు ఇవ్వకపోయి నా, అప్పులు పెట్టినా సరుకు ఆయనకే అమ్మేవారు. నాయుడుగారు ప్రతిరోజూ రెండు బుట్టలు మాత్రం గోదారి రొయ్యని మద్రాసుకు పంపించే వారు. సాయంకాలం అయ్యేసరికి ఆయన చుట్టూ నలుగు రు పల్లెకార్లు చేరిపోయేవారు. నాయుడుగారి దర్జా కి కొదవలేదు. ఆయన చీటీ రాసిస్తే మాత్రం బాటి ల్సు వచ్చిపడిపోయేవి. ఆయన ఫ్యామిలీ మాత్రం అక్కడ లేదు. ఎప్పుడన్నా కొన్ని వందలు మని ఆర్డరు చేయించే వాడు ఇంటికి.

అక్కడే ఓ అమ్మాయి ఓ గదిలో వుండేది. ఆ అమ్మాయితో పాటు ఓ పిల్ల వుండేది. ఆ పిల్ల ఆ అమ్మాయి చెల్లెలనుకున్నాను. నాయుడు గారు చెప్పేదాకా నాకా విషయం తెలియదు. సాయం కాలం అయ్యేసరికి శుభ్రంగా స్నానం చేసి ఇస్త్రీ చేసిన చీర కట్టుకుని తలలో పూలెట్టుకుని గోదారి కేసి చూస్తూ ఆ అమ్మాయి కనిపించేది. అప్పుడు నాకు వసుధ గుర్తొచ్చేది. నేను ఫ్యాక్టరీ నుండి వస్తా నని నా కోసం అలాగే ఎదురుచూసేది. ఆ అమ్మా యి బొద్దుగా, ఎర్రగా వుండేది. ఆమె దగ్గర్నుండి లక్సు సబ్బు వాసన, మల్లెపూల వాసన, పౌడర్ వాసన కలగలిపి వచ్చేవి. నాయుడుగారి పక్కనున్న ప్పుడు మందువాసన, వాటితో కలిసిపోయిన ప్పుడు చిరాకనిపించేది. ఆ అమ్మాయికేసి ఓరగా చూస్తూ నాయుడు సరసంగా తన అనుభవం చెప్పే వాడు. ఆ అమ్మాయి అతన్ని పట్టించుకునేది కాదు. నన్ను చూసినప్పుడు మాత్రం నవ్వుతున్నట్టు నాకు అనిపించేది.

''అదెవరనుకుంటున్నావురా. ఒకప్పుడు వొళ్ల మ్ముకుని బతికేది. నిడదవోలులో సిమ్మాచెలం అనే వోడు దాన్ని పర్మినెంటుగా వుంచుకుంటానని చెప్పి రాజమండ్రి తీసుకొచ్చి ఈ గట్టు మీదెట్టాడు. వారా నికోసారి వొచ్చెల్తాడు. ఆ పిల్ల దానికి కాపలా అన్నాడు.

''కాపలా దేనికి?'' అన్నాను.

''ఓరి అమాయకుడా. అదెవరి దగ్గరికీ పోకుండా బందోబస్తు ఏర్పాటు చేశాడు'' అన్నాడు.

నేను నివ్వెరపోయాను. 'కానీ అది నీతిగల పిల్ల రా' అన్నాడు. నేను మాట్లాడలేకపోయాను. అక్కడ చాకలివాళ్ళు, ఇంకా పల్లెకార్ల కుటుంబాల వారు వుండేవారు. అందులో కొంతమంది వ్యభిచారం చేసి బతికేవారు. వాళ్ళందరూ రాత్రిపూట కూర్చుని మాట్లాడుకునే వారు.

'అబ్బాయి ఇలారారా' అని నాయుడుగారు పిలిచారు.

ఆయన దగ్గరకు వెళ్ళాను. ఆయన దగ్గర ఎవరూ లేరు.

''గోదావరంటే ఆడపిల్లరా. గోదార్లో సుడిగుండా లున్నాయి. ఇసుక తిన్నెలున్నాయి. ఈ నీటితోనే పంటలు పండుతాయి. ఇది పొంగితే కొంపలు కొల్లే రవుతాయి. ఇక్కడ 'పులస' చేప గొప్ప రుచిగా వుంటుంది. మనిద్దరం కలిసి ఓ వెన్నెలరాత్రి ఇసకతి న్నెల మీదకెళ్దాం అన్నాడు. నేను తలూపాను.

''నీకీసంగతి తెలుసా. ఆ నిడదవోలోడు ఆ అమ్మాయికి కడుపునిండా తిండి పెట్టకుండా చంపే స్తున్నాడంట'' అన్నాడు.

''అదేంటి?'' అన్నాను.

''ఆడొట్టి ఎదవరా. అంత చేతకానెదవ. ఎందుకు ఆ అమ్మాయిని 'మెయింటెన్' చెయ్యాల. వొదిలేస్తే దాని బతుకు అది బతుకుద్ది కదా. చాయ్ తాగి నాలుగు రోజులయిందని తెలిసి మొన్నే వంద రూపాయలిచ్చా. వద్దనింది. నేనే కోప్పడ్డా. మళ్ళీ ఇస్తానని తీసుకొంది. గొప్ప అభిమానం గల పిల్ల'' అన్నాడు.

నాకు ఆ అమ్మాయి మీద గొప్ప గౌరవ భావం కలిగింది. అమ్మాయినుంచుకున్న వాడి ముఖం నేను చూడలేదు. ఈసారి తప్పకుండా చూడాలను కున్నాను. చీకటి పడ్డాక వస్తాడు. మళ్ళీ తెలవార గట్ట ఎప్పుడో వెళ్ళిపోతాడు. నేను ఆ వెన్నెలరాత్రి ఆ మనిషి కోసం బలవంతాన నిద్ర ఆపుకొని కాపుకా శాను. అర్ధరాత్రి వచ్చాడు. ఆ వెన్నెల్లో కూడా ఆ మనిషి నాకు నచ్చలేదు. ముందు గట్టిగా మాటలు వినిపించాయి. తర్వాత ఏం జరిగిందో తెలియదు. పళ్ళెం విసిరేసిన చప్పుడు.

నాకు నిద్రపట్టలేదు. మూసిన తలుపులకేసి అట్టానే చూస్తూ కూర్చున్నాను. కళ్ళు మండుతు న్నాయి. గుండె కూడా. ఈరోజన్నా నాలుగు డబ్బులు ఇచ్చి వెళ్తాడో లేదో అసలు ఎలా బతుకు తుందనుకుంటాడు? వాడిని నాలుగు తన్నాలని పించింది. గోదారి మాత్రం వేటితోనూ సంబంధం లేనట్లు గంభీరంగా వుంది. చూస్తుండగానే వెలుగు

## జిహ్వా చాపల్యం



చిత్తూరు నాగయ్యకు అడపాదడపా పరిమితిగా మందు పుచ్చుకునే అలవాటు వుండేది. అనుపా నంగా, అసలు ద్రవానికి ఉపద్రవంగా సోడా వాడేవారు. సినిమా పరిశ్రమలో ఆయనను అందరూ 'నాన్నగారూ' అని గౌరవంగా పిలిచే వారు. ఒకానొక మందు సందర్భంలో ఒక అనుభవజ్ఞుడు ''నాన్నగారూ! మీరు సోడా వాడడం మంచిది కాదు. నీళ్లతో పుచ్చుకో వడం శ్రేయస్కరం'' అని సలహా ఇచ్చాడు. దానికి నాన్న గారు తనదైన శైలిలో రెండు చేతులూ వూపుతూ ''వద్దు నాయనా వద్దు.

ఇదొక పెద్దచాపల్యం. నీళ్ళతో అలవాటుపడితే, యిక నీళ్ళు కనిపించినపుడల్లా మందుని కోరుతుంది మనసు. సోడా అంటే ఎప్పుడూ అంతగా కళ్ళెదుట వుండదు కదా'' అన్నారట.

రేఖలు పరుచుకుంటున్నాయి. ఆ తలుపులు తెరుచుకున్నాయి. అతను బయటికొచ్చాడు. స్ఫోటకపు మచ్చలు... వాడి ముఖం చూస్తే అయిదారు మర్డర్లు చేసినట్టు కనిపించాడు.

బతుకుదెరువు కోసం డిటెక్టివ్ కథలు రాసుకుందామనుకున్నాను గానీ గోదారీ - నాయుడు గారి పరిచయమూ - ఆ అమ్మాయి - పల్లెకార్లు - గోదారి మీద వంతెన్లూ - పడవలూ నన్ను మార్చేశాయి. ఎప్పుడో ఒకప్పుడు నేను ప్రేమించే - నన్ను ప్రేమించే కథలు కూడా రాయగలననుకున్నాను.

మరో నెల గడిచిపోయింది.

మళ్లీ వెన్నెల వచ్చింది.

'అబ్బాయి మనం ఈ రాత్రికి ఇసక తిన్నెల మీదకు వెళ్తున్నాం' అన్నాడు నాయుడుగారు. పగలంతా రొయ్యల లెక్కల్తో - గోదావరి స్టేషన్లో సరిపోయేది. దూరంగా ఇసుకతిన్నెలు కనిపించేవి. వాటిని చూడటం తప్పవాటి చెంతకు ఎప్పుడూ వెళ్ళలేదు. అందుకే ఆయన ఆ మాట అనగానే బోల్డంత ఆనందం కనిపించింది నా ముఖంలో. నాయుడు గారి కళ్ళూ వెలిగిపోయాయి. నాకు ఏ కూరంటే ఇష్టమో మాటల్లో తెలుసుకున్నాడు. ఎప్పుడు రాత్రవుతుందా అని ఎదురు చూస్తున్నాను.

తొమ్మిది గంటలయింది. అప్పుడు నాయుడు గారు 'పదపోదాం' అన్నాడు. ఆయన లుంగీ మీద వున్నాడు. నేను పైజమా వేసుకున్నాను. ' ఇదేంటి లుంగీ కట్టుకోరాదూ' అన్నాడు. 'నాకిదే ఇష్టం' అన్నాను. తలూపి నా చెయ్యి అందుకున్నాడు. ఒడ్డున పడవ తయారుగా వుంది. నాకెందుకో అది పుష్పక విమానంలా అనిపించింది. నీళ్లలో కళ్లుపెట్టి పడవ ఎక్కుతున్నప్పుడు కాళ్ళు జివ్వున లాగాయి. పడవ అటూ ఇటూ వూగింది. నాయుడు గారు ఎక్కేటప్పుడు పడవని కదలకుండా పట్టుకున్నాడు పల్లెకారతను.

నీటిలోకి పడవ జారింది. గోదారి నీళ్ళను చేతిలోకి తీసుకున్నాను. ఇది మొదటిసారి కాకపోయినా నాకు వెర్రి ఆనందం కలిగింది. నాయుడు గారు మాట్లాడకుండా చూస్తున్నాడు చందమామకేసి. ఆయన ముఖంలో నాకు మొదటిసారిగా విషాదం కనిపించింది. పోయిన తన ఆస్తుల్ని తలుచుకుని బాధపడుతున్నాడా అనుకున్నాను. ఈ రెండు నెలల పరిచయంలో అతనెప్పుడూ వాటి గురించి బాధపడ్డ దాఖలాలు లేవు. మనుషులకి ఆస్తులు లేకపోవటమేనా విషాదం కలిగించేది - నాకు వసుధ గుర్తొచ్చింది. ఇప్పుడీ పడవలో తానూ - నేనూ మా బాబుగాడూ ప్రయాణం చేస్తే బాగుండేది కదా అనుకున్నాను.

పడవ ఇసుకతిన్నెని తాకింది. నేను ఎగిరిదూకి పరిగెత్తాను. ఇసుక తలమీదకు చిమ్మింది. దోసిటనిండా ఇసుకనందుకున్నాను. అందులో గోదారి కనిపించింది. నాయుడు గారు నవ్వుతూ వస్తున్నాడు.

ఆయనకు విషాదం ఏమిటి - నా భ్రమ!

నేను ఇసుకతో ఆడుకుంటున్నప్పుడు మెల్లగా ఆకలి గుర్తొచ్చింది. అప్పుడు నాయుడుగారి దగ్గరకు వెళ్ళాను.

'' ఆకలవుతుందా!'' అన్నాడాయన.

సిగ్గుగా తలూపాను.

అప్పుడు కనిపించిందా పడవ. కొద్దిసేపటి తర్వాత అది ఇసుకతిన్నెని తాకింది.

పల్లెకారతను పొట్లాలు తెస్తున్నాడు. అప్పుడు గమనించాను. ఆ అమ్మాయి తలదించుకుని నడిచి వస్తోంది. నేను ఆశ్చర్యంగా నాయుడుగారికేసి ఆ అమ్మాయికేసి చూశాను. ఆయనేం మాట్లాడలేదు. పడవలో ఇంకా కొన్ని పదార్థాలున్నాయి. ఓ 'చాప' వుంది. దుప్పట్లున్నాయి. వాటన్నింటిని ఇసుకతిన్నెల మీదకు తెచ్చారు. మేం నలుగురం కూర్చున్నాం.

'అబ్బాయి - మీ ఇద్దరూ భోం చేయండ్రా' అన్నాడు.

'మీరు' అన్నాను.

'నేనూ - వీడూ తర్వాత తింటాం' అన్నాడు. ఇసుకతిన్నెల మీద - ఆ అమ్మాయి తాలూకు సువాసనల్తోపాటు నాయుడు గారి మద్యం కలిసిపోయింది. నాకు ఆకలిగా వుంది. పల్లెకారతను రాబోతుంటే ఆమె వారించింది. నాకు పళ్ళెం అందించి తనే వడ్డించింది. 'మీరూ' అన్నాను. నాకేసి ఆశ్చర్యంగా, ఆనందంగా చూసింది.

'నువ్వూ తిను' అన్నాడు నాయుడు గారు.

ఆ అమ్మాయి మాట్లాడకుండా నాకేసి చూసింది.

'కొంచెం మందు పుచ్చుకుంటావా?' అన్నాడాయన. తల అడ్డంగా వూపింది. నేను అన్నం కలుపుకొని తినటం మొదలు పెట్టాను. చాలా రోజుల తర్వాత భోజనం ఎంత బాగుందో. నేను తింటుంటే కొసరి కొసరి వడ్డించింది. 'చాలు' అంటుంటే 'తినవయ్యా కుర్రాడా' అన్నాడు. 'నాకు కొంచెం పెరుగన్నం చాలు' అన్నాడు. నేను భోంచేసి చేతులు కడుక్కున్నాను.

ఆ అమ్మాయి భోజనం తిననే లేదు.

నాయుడు గారి లేచి నన్ను పక్కకు తీసుకెళ్ళాడు.

'భోజనం బాగుందా?' అన్నాడు.

'బాగుంది. ఆ అమ్మాయి కూడా తింటే ఇంకా బాగుండేది' అన్నాను.

మాట్లాడకుండా తలూపాడు.

'నీ కోసమే ఆ అమ్మాయిని పిలిపించాను' అన్నాడు.

'నా కోసమా!' అన్నాను కంగారుగా.

'ఎందుకంత కంగారుపడతావ్. ఆ అమ్మాయికేసి నువ్వెట్టా చూస్తావో నాకు తెలియదా' అన్నాడాయన నవ్వుతూ.

'మీరు పొరపాటు పడ్డారు' అన్నాను కొంచెం సీరియస్‌గా.

'పడితే పడ్డాను. ఇప్పుడు నువ్వు ఈ ఇసుక తిన్నెల మీద -అదిగో దుప్పట్లు. ఆ అమ్మాయిని అలా తీసుకెళ్ళు. ఇదో కొత్త అనుభవం' అని భుజం తట్టాడు.

'నేను అలాంటి వాడ్ని కాదు'.

' ఏడ్చావులే. మొహమాట పడకు. జీవితంలో ఓసారి తప్పుచేస్తే ఏం కొంప ముంచుకుపోదు' అన్నాడు. నేనేదో చెప్పబోయాను. వినకుండా వెళ్ళిపోయి ఆ అమ్మాయితో ఏదో చెప్పాడు. తలూపింది.

తాను నా దగ్గరికి నడచివచ్చి నా చేతినందుకుంది. ఒక్కసారిగా విద్యుత్ ప్రవాహం - నాకు తెలియకుండానే అడుగులు వేసుకుంటూ వెళ్ళాను దూరంగా. నాయుడు గారు కనిపించనంత దూరంగా.

' ఇక్కడ బాగుంది' అంది. ఇద్దరం కూర్చున్నాం. చాలాసేపు మాటలు లేవు.

'నాయుడు గారేం చెప్పారు?'' అన్నాను నోరు పెగల్చుకుని.

'మీకు కొత్త అని చెప్పారు'

'నాకు పెళ్ళయింది' అన్నాను వెంటనే.

' ఒక బాబు కూడా' అంది.

మళ్ళీ నాలో విద్యుత్ ప్రవాహం. ఇసుకలో చూపుడు వేలితో గీతలు గీస్తున్నాను. రాత్రి కరుగుతోంది.

'గీతలు ఇంకెప్పుడైనా గీసుకోవచ్చు' అంది.

తలదించుకున్న వాడినల్లా పైకెత్తాను. ఆమె ముఖంలోకి చూశాను. అందంగా వుంది. దివ్యంగా వుంది. గోదారిలా వుంది. భవిష్యత్‌లో నేను రాయాల్సిన కావ్యంలా వుంది.

'నేను.. నాకు... ఈ ఇసుకతిన్నెల్ని చూడాలని వచ్చాను' అన్నాను. ఏమనాలో తెలియక.

''చూశారుగా. ఎంతసేపు చూసినా దాహం తీరదు గోదావరి గొప్పతనం అదే'' అంది. నేను మాట్లాడలేకపోయాను.

ఆమె ముందుకు కదిలింది. నన్ను గాఢంగా కౌగలించుకునే ప్రయత్నం చేసింది. నేను ఇంకా నిగ్రహించుకోలేక పోయాను. నేనూ ఆమెను ఊపిరాడనంతగా ఉక్కిరిబిక్కిరి చేయాలనుకున్నాను.

ఆమె ఏమీ తినలేదని గుర్తొచ్చింది. ఆమె కడుపులోని ఆకలి ఆ వత్తిడిని భరించగలదా అని భయపడ్డాను. పెదవులకు ఆ ఇబ్బంది లేదు.

ఆ అమ్మాయిని గాఢంగా ముద్దు పెట్టుకున్నాను.

'ఏడుస్తున్నావా' అంది. నేను మాట్లాడలేదు.

---

ఆ రాత్రి నాయుడు గారు నన్ను పక్కన కూర్చోబెట్టుకుని -

'నీకింత మొహమాటమయితే ఎట్టా అబ్బాయి' అన్నాడు. నేను తలదించుకున్నాను.

''అది గొప్ప నీతిగల పిల్లరా - అంతకంటే అభిమానం కలది. ఆడికా పిల్ల మీద అనుమానం. నేనిచ్చిన వంద రూపాయలు తిరిగివ్వలేక పోతున్నానని ఆ ఇసుక తిన్నెమీదకు వచ్చింది. మీ బాకీ అలానే వుండిపోయిందని బాధ పడింది'' అన్నాడు.

''అదేంటి మీరు...'' అన్నాను...

''ఈ నాయుడు చెడిపోయినోడే కానీ నాకూ నీతుందిరా. ఆ పిల్ల అప్పుడు నాకు తోబుట్టువులా కనిపించింది'' అన్నాడు. అలా అంటున్నప్పుడు నాయుడుగారి గొంతు వణికిందా! ఏమో!

నా కళ్ళలో గోదారి ఉప్పొంగిపోయింది.

---

ఆ అమ్మాయి వెన్నెల రాత్రి పడవమీద ఇసుకతిన్నెల మీదకెళ్ళిందని నిడదవోలు మచ్చల మనిషికి తర్వాతెప్పుడో తెలిసిందంట.

ఆ తర్వాత.

ఈరోజుకీ ఆ చివరి వాక్యాలు నేను రాయలేను. నన్ను క్షమించండి.